తెలంగాణ ఆత్మహత్యలకు వ్యతిరేకంగా ...

# సామూహిక ప్రతిజ్ఞ

## తేది 18 ఆగస్టు 2010, ఉ. 11 గంటలకు

వీరోచిత పోరాటాలకు, సంఘటిత చైతన్యానికి మారుపేరుగా నిలిచిన తెలంగాణ గడ్డ మీద పుట్టినందుకు నేను ఎంతో గర్వపడుతున్నాను. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు డిమాండు నాలుగుకోట్ల మంది తెలంగాణ ప్రజల సమిష్టి స్వప్నమన్న సత్యాన్ని గుర్తిస్తున్నాను. ప్రజాస్వామిక పద్ధతుల్లో, రాజ్యాంగబద్ధంగా తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు స్వప్నం నిజమవుతుందని మనస్ఫూర్తిగా నమ్ముతున్నాను. తెలంగాణ ప్రజల ప్రజాస్వామి క ఉద్యమాన్ని అడ్డుకునేందుకు, అణచివేసేందుకు ఎన్ని ప్రయత్నాలు జరిగినా ఎలాంటి మానసిక ఒత్తిడికి లోనుకాకుండా, ఆందోళనతో నిరాశ చెందకుండా, భయంతో బలహీనపడకుండా, నిస్పృహలకు లోనుకాకుండా, గుండె నిబ్బరంతో ఉద్యమానికి అండగా నిలబడతానని ప్రతిజ్ఞ చేస్తున్నాను.

ఆత్మహత్యల కారణంగా తెలంగాణ ఉద్యమం నిర్వీర్యమవుతున్నందువల్ల, తెలంగాణ రాష్ట్ర భవిష్యత్తు పునర్నిర్మాణంలో మనవంతుపాత్రను పోషించవలసి ఉన్నందున, ఇకముందు ఏ ఒక్కరూ ఆత్మహత్యకు పాల్పడవద్దని, నేనుగానీ ... నాకు తెలిసిన మరెవ్వరుగానీ ఆత్మహత్య చేసుకోకుండా చూస్తానని నా మనస్సాక్షిగా మరియు 'తెలంగాణ తల్లి' సాక్షిగా ప్రమాణం చేస్తున్నాను.

– తెలంగాణ ఆత్మహత్యల  నిరోధక కమిటీ

– తెలంగాణ జేఏసీ

– తెలంగాణ విద్యార్థి సంఘాల జేఏసీ

**ఉమ్మడిగా చేస్తున్న మనవి ...**

మీరు మీ మీ ప్రాంతాల్లోని విద్యాసంస్థలు, కార్యాలయాలు, పనిప్రదేశాల్లోనూ, నివాసాల్లోనూ ఈ సామూహిక ప్రతిజ్ఞచేసి ఆత్మహత్యల రహిత తెలంగాణ సాధన పోరాటంలో భాగస్వాములు కావాలని పిలుపునిస్తున్నాము.